RNI NO.APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
ఆదివారం , సెప్టెంబర్ 20 , 2026

# "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమంలో మొక్కలు నాటిన అదనపు కలెక్టర్ శ్రీజ



**తల్లాడ, సెప్టెంబర్ 19 (తెలంగాణ వాణి):**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు చేపట్టిన "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమంలో భాగంగా పినపాక జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరు మీద మొక్క నాటి సంరక్షించాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ శ్రీజ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు, ఇన్‌చార్జి డీఈవో సదానందం, ఎంపీడీవో శ్రీధర్ రాజు, ఎంఈవో దామోదర ప్రసాద్, ఏపీవో కోటయ్య, ఈసీ అరుంధతి, సాంకేతిక సహాయకులు నజీర్, సునీత, ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి పరశురామ్, ఫీల్డ్ అసిస్టెంట్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సిద్దారావు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

## - ప్రీ-ప్రైమరీతో చిన్నారులకు విద్యకు బలమైన పునాది



**టేకులపల్లి, సెప్టెంబర్ 19 (తెలంగాణ వాణి):**
ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత విద్యా సదుపాయాలు అందుతున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని ఎంపీపీఎస్ వాగొడ్డు తండ ప్రధానోపాధ్యాయులు భూక్యా వీరన్న సూచించారు. ప్రీ-ప్రైమరీ విద్యతో చిన్నారుల్లో చిన్న వయస్సు నుంచే విద్యపై ఆసక్తి పెంపొందుతుందని తెలిపారు. తెలంగాణ దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బాణోతు లక్ష్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు విద్యను అందుబాటులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. "ప్రైవేట్ విద్య వద్దు--ప్రభుత్వ విద్య ముద్దు" అనే భావనతో తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రీ-ప్రైమరీ టీచర్ మాలోత్ రాణి, ఉపాధ్యాయులు భాను ప్రియ, మాలోత్ చైతన్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీ బానోతు కృష్ణకు నివాళులు





**తల్లాడ, సెప్టెంబర్ 19 (తెలంగాణ వాణి):**
మల్సూర్ తండాకు చెందిన మాజీ ఎంపీటీసీ బానోతు కృష్ణ దశదినకర్మ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, ఏఎంసీ చైర్మన్ నీరజ, తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మారెడ్డి, మల్సూర్ తండా సర్పంచ్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు తాళ్ల జోసెఫ్, నాయకులు గణేశుల రవి, మిట్టపల్లి సర్పంచ్ పొట్రూ శరత్, ఎస్టీ సెల్ కార్యదర్శి దశరథ నాయక్, మల్సూర్ తండా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రీడల్లో లూర్దుమాత విద్యార్థుల సత్తా



## - అథ్లెటిక్స్‌లో 17 పతకాలు.. వాలీబాల్‌లో ద్వితీయ స్థానం

**తల్లాడ, సెప్టెంబర్ 19 (తెలంగాణ వాణి):**
మండల స్థాయి క్రీడా పోటీల్లో నారాయణపురంలోని లూర్దుమాత హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. అథ్లెటిక్స్ విభాగంలో వివిధ ఈవెంట్లలో ప్రతిభ కనబరిచి మొత్తం 17 పతకాలు సాధించారు. అదేవిధంగా అండర్-14 బాలుర వాలీబాల్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చింది. అండర్-14 బాలుర విభాగంలో పి. శశికాంత్ 400 మీటర్ల పరుగులో తృతీయ స్థానం, లాంగ్ జంప్‌లో తృతీయ స్థానం, షాట్‌పుట్‌లో ద్వితీయ స్థానం సాధించాడు. జె. అభిషేక్ లాంగ్ జంప్‌లో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నాడు. అండర్-14 బాలికల విభాగంలో పి. సాయి శ్రవంతి 100 మీటర్లు, 400 మీటర్ల పరుగులతో పాటు షాట్‌పుట్‌లోనూ ప్రథమ స్థానాలు సాధించి ప్రతిభ చాటింది. పి. తేజశ్రీ 100 మీటర్ల పరుగులో తృతీయ, లాంగ్ జంప్‌లో ద్వితీయ స్థానం సాధించింది. ఎం. సాత్విక లాంగ్ జంప్‌లో తృతీయ, ఎస్. ప్రణవి షాట్‌పుట్‌లో తృతీయ స్థానం సాధించారు. అండర్-17 బాలుర విభాగంలో ఎం. చరితేష్ 100 మీటర్ల పరుగులో ప్రథమ స్థానం, షేక్ అజీమ్ 600 మీటర్ల పరుగులో తృతీయ స్థానం, ఎం. బాల వరుణ్ తేజ్ షాట్‌పుట్‌లో ప్రథమ స్థానం సాధించారు.
అండర్-17 బాలికల విభాగంలో కె. సంవిధ 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్‌లో ప్రథమ స్థానాలు సాధించగా, బి. సింధు 100 మీటర్ల పరుగులో ద్వితీయ స్థానం సాధించింది. విజేత విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ సత్య, ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ ప్రసన్న, పీఈటీ చలపతి అభినందించారు. విద్యార్థుల కృషి, క్రమశిక్షణ, క్రీడా స్ఫూర్తిని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో ఉన్నత స్థాయి పోటీల్లోనూ మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# డాన్ బోస్కో స్కూల్‌లో ముగిసిన మండల స్థాయి క్రీడా పోటీలు








**తల్లాడ, సెప్టెంబర్ 19 (తెలంగాణ వాణి):**
పినపాక డాన్ బోస్కో స్కూల్‌లో మూడు రోజులుగా నిర్వహించిన మండల స్థాయి పాఠశాల క్రీడా పోటీలు ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో ఎంఈఓ దామోదర ప్రసాద్, క్రీడల కన్వీనర్ ఉంగరాల వెంకటేశ్వరరావు, ఆర్గనైజర్ సెక్రెటరీ పాపారావు పాల్గొని విజేత జట్లను అభినందించారు. విజేత జట్లకు ఏమిరెడ్డి కృష్ణారెడ్డి సతీమణి జ్ఞాపకార్థం వారి కుమార్తె శీలం నాగమణి బహుమతులు అందజేశారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీల్లో డాన్ బోస్కో, బాలభారతి, లూర్దుమాత, యూనివర్సిల్, జడ్పీహెచ్ఎస్ కుర్నవల్లి, జడ్పీహెచ్ఎస్ తల్లాడ, జడ్పీహెచ్ఎస్ పినపాక జట్లు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించాయి. క్రీడలకు వేదిక కల్పించిన డాన్ బోస్కో స్కూల్ ప్రిన్సిపల్ ఫాదర్ వై. ప్రదీప్ రెడ్డి, పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమంలో సునీల్, రాజేష్, చంద్రమోహన్, పీఈటీలు శ్రీదేవి, శివ, రమేష్, ప్రసాద్, మోహన్‌రావు, నరసింహారావు, గోపి, సాగర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హి సేవాలో విద్యార్థులకు బహుమతులు

## - టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు నాయక్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు






**టేకులపల్లి, సెప్టెంబర్ 20 (తెలంగాణ వాణి):**
పరిశుభ్రమైన పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు టేకులపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో శనివారం 'స్వచ్ఛతా హి సేవా' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులతో గ్రామంలో చైతన్య ర్యాలీ నిర్వహించి పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి మొదటి, రెండో, మూడో స్థానాల బహుమతులను గ్రామ సర్పంచ్ బోడ బాలు నాయక్ అందజేశారు. అనంతరం ప్రీ-ప్రైమరీ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, సౌకర్యాలను పరిశీలించారు. స్థానిక అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి చిన్నారులకు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య సూత్రాలు, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.
కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు వెంకయ్య, ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది, ప్రీ-ప్రైమరీ ఉపాధ్యాయురాలు, ఆయా, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లాడలో ఘనంగా వినాయక నిమజ్జనం

## - రెడ్డి యువజన సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం



**తల్లాడ, సెప్టెంబర్ 19 (తెలంగాణ వాణి):**
వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా తల్లాడ పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. పూజారి తనుగుల మణికంఠ శర్మ మంత్రోచ్చారణల మధ్య గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉదయం కలశంతో పట్టణ పురవీధుల్లో మేళతాళాలు, బాజాభజంత్రీలతో ఊరేగింపు నిర్వహించారు.
సాయంత్రం 6 గంటలకు భారీ ఊరేగింపుతో వినాయక నిమజ్జనం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నిమజ్జనాన్ని పురస్కరించుకొని రెడ్డి యువజన సంఘం ఆధ్వర్యంలో భక్తులు, ప్రజలకు మహా అన్నదానం ఏర్పాటు చేశారు. అలాగే సాయంత్రం 6 గంటలకు లడ్డూ వేలం పాట నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెరికె నాగేశ్వరరావు, రెడ్డి సంఘం నాయకులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, విగ్రహ దాత మునుకూరి అప్పిరెడ్డి, నేరెళ్ళ పుల్లారెడ్డి, కోడూరి నాగేశ్వరరావు, కరుణాకర్ రెడ్డి, నిర్వాకులు దగ్గుల రాజశేఖర్ రెడ్డి, నరాల గోపాల్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, భద్రారెడ్డి, దగ్గుల జమలారెడ్డి, హరీష్ రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 23 ఏళ్ల విద్యుత్ స్తంభాల సమస్యకు పరిష్కారం



**జూలూరుపాడు, సెప్టెంబర్ 19 (తెలంగాణ వాణి):**
వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కృషితో పడమట నర్సాపురం గ్రామపంచాయతీ పరిధిలోని దండుమిట్ట తండా సమీప ఇమ్మానుయేలు చర్చికి 23 ఏళ్లుగా ఉన్న విద్యుత్ స్తంభాల సమస్యకు పరిష్కారం లభించింది. ఎమ్మెల్యే ఆదేశాలతో విద్యుత్ శాఖ ఏఈ, సిబ్బంది చర్చి పరిసరాలను పరిశీలించి సుమారు 12 విద్యుత్ స్తంభాలు, సపోర్ట్ స్తంభాలు ఏర్పాటు చేశారు. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వీరు నాయక్, సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు చర్చి పాస్టర్ కబీర్ దాస్, సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# అమ్మ పేరుతో మొక్క నాటుదాం



**తల్లాడ, సెప్టెంబర్ 19 (తెలంగాణ వాణి):**
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సేవా -2026లో భాగంగా స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటి నీరు పోశారు. "అమ్మ పేరుతో ఒక మొక్క.. అమ్మకిచ్చే గొప్ప కానుక" అనే సందేశంతో పచ్చదనం పెంచాలని సూచించారు. ప్రతి ఒక్కరూ చెట్టు నాటి ప్రకృతిని కాపాడాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు, హెచ్ఎం గిరిజారాణి, వార్డు సభ్యులు, నాయకులు, ఉపాధ్యాయులు, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

# చెక్ పోస్టుల్లో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బంది



**టేకులపల్లి, సెప్టెంబర్ 19 (తెలంగాణ వాణి):**
సింగరేణి సెక్యూరిటీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న మహిళా జనరల్ అసిస్టెంట్లు చెక్ పోస్టుల్లో సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని ఇల్లందు ఏరియా జీఎం వి. కృష్ణయ్య అన్నారు. కోయగూడెం చెక్ పోస్టును సందర్శించిన జీఎం మహిళా సిబ్బంది పనితీరును పరిశీలించారు. లారీల రాకపోకలు, డ్రైవర్ వివరాలు, లైసెన్సులు, బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు, బొగ్గు లోడ్ తదితర అంశాలను తనిఖీ చేసే విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారి ప్రతిభను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అంజిరెడ్డి, జూనియర్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్, జమేదార్ ఈశ్వరయ్య, సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

# అన్నారుగూడెంలో మహా అన్నదానం

## భారీగా పాల్గొన్న భక్తులు, గ్రామస్తులు



**తల్లాడ, సెప్టెంబర్ 19 (తెలంగాణ వాణి):**
వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తల్లాడ మండలం అన్నారు. గూడెం గ్రామంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి రమేష్, మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత--మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీలు తుమ్మలపల్లి సత్యవతి, జోసెఫ్, జిల్లా కమిటీ నాయకుడు కోసూరు వెంకటేశ్వరరావు (కేవీ), షిరిడీ సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు ప్రారంభించారు. గ్రామ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
ఆదివారం , సెప్టెంబర్ 20 , 2026

# మహిళా మార్ట్ పనులను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శ్రీజ






**తల్లాడ, సెప్టెంబర్ 19 (తెలంగాణ వాణి):** తల్లాడ మండలంలో నిర్మాణంలో ఉన్న మహిళా మార్ట్ పనులను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణ పనుల పురోగతి, పూర్తయినవి, పెండింగ్ పనుల వివరాలను ఎంపీడీవో శ్రీధర్ రాజు, అటవీ శాఖ బీట్ ఆఫీసర్ సిద్ధారావును అడిగి తెలుసుకున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి మహిళా సంఘాలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాలు, గిరిజనులు ఉత్పత్తి చేసే వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించి వారి ఆర్థికాభివృద్ధికి మహిళా మార్ట్ దోహదపడుతుందని తెలిపారు.

# గణనాథుడి దీవెనలే మార్గదర్శకం

## పలు అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న కొత్వాల దంపతులు






**పాల్వంచ, సెప్టెంబర్ 19 (తెలంగాణ వాణి):** ఆదిదేవుడు గణేశుని దీవెనలే సకల మానవాళికి మార్గదర్శకమని డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పాల్వంచలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో ఆయన, 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి పాల్గొన్నారు. రజక వీధి, అయ్యప్పనగర్, సబ్‌స్టేషన్ ఏరియా, బొల్లోరిగూడెం, రాంనగర్ ప్రాంతాల్లో జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులను అభినందించారు. బాపూజీనగర్‌లో కాపు సంఘం ఆధ్వర్యంలో, హైస్కూల్ రోడ్డులో ఏకదంత ఆధ్వర్యంలో రూ.1.50 కోట్ల కరెన్సీ నోట్లతో అలంకరించిన గణేష్ మండపాలను కొత్వాల దంపతులు సందర్శించారు. కార్యక్రమాల్లో యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్నగౌడ్, చింతా నాగరాజు, మిరియాల కమలాకర్, అన్వర్, సురేష్, బెతంశెట్టి విజయ్, వెంకట్, బబ్లూ, పిలక రమేష్, బూసి శ్రీను, శంకర్ రావు, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనగర్‌లో లక్ష్మీ గణపతి మండపంలో ప్రత్యేక పూజలు

**లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 20 (తెలంగాణ వాణి):**



శ్రీనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని 5వ వీధిలో గల శ్రీ లక్ష్మీ గణపతి మండపంలో శుక్రవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతిరోజూ పూజలు, అన్నదానం నిర్వహించడం అభినందనీయమని, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో గ్రామంలో ఐకమత్యం పెంపొందుతుందని వక్తలు అన్నారు. కార్యక్రమంలో కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి లయన్ కోనేరు పూర్ణచందరరావు, డాక్టర్ బిందు పల్లవి, మెడికేర్ డయాగ్నస్టిక్స్ అధినేత డాక్టర్ ప్రవీణ్, వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్, డిస్ట్రిక్ట్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సెక్రటరీ పల్లపోతు శ్రీనివాస్, ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ వహీదున్నీసా, బీజేపీ రాష్ట్ర నాయకురాలు విజయలక్ష్మి, వార్డు సభ్యుడు లగడపాటి రమేష్ చంద్, వట్టికొండ సాంబశివరావు, రామకృష్ణ, సురేష్, ఉత్సవ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనకల్‌లో లాసలేట్ మరియతల్లి మహోత్సవం

## - ఘనంగా నిర్వహించిన నవదిన ప్రార్థనలు





**తల్లాడ, సెప్టెంబర్ 19 (తెలంగాణ వాణి):** తల్లాడ మండలం నూతనకల్ విచారణలో పరిశుద్ధ లాసలేట్ మరియతల్లి మహోత్సవ వేడుకలు విచారణ గురువు రెవ. ఫాదర్ నిఖిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఖమ్మం పీఠాధిపతులు డా. సగిలి ప్రకాష్ డీడీ హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిషప్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ మరియతల్లి బోధనలు విశ్వాసులకు ధైర్యం, ఆధ్యాత్మిక బలాన్ని అందిస్తాయని అన్నారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన నవదిన ప్రార్థనలు, జపమాలలు, దివ్యబలి పూజలు విజయవంతంగా నిర్వహించిన విచారణ గురువు, ఉపదేశికులు, సంఘ పెద్దలను అభినందించారు. కార్యక్రమంలో తల్లాడ, మిట్టపల్లి విచారణ గురువులు, సిస్టర్స్, ఉపదేశికులు, సంఘ పెద్దలు, మరియదళం సభ్యులు, విశ్వాసులు, భక్తులు పాల్గొన్నారు.

# పాల్వంచలో జాతీయస్థాయి టెన్నిస్ పోటీలు



**పాల్వంచ, సెప్టెంబర్ 20 (తెలంగాణ వాణి):** పాల్వంచలో జాతీయస్థాయి టెన్నిస్ పోటీలు నిర్వహించడం హర్షణీయమని పాల్వంచ సొసైటీ చైర్మన్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. 8వ డివిజన్ శ్రీనివాసకాలనీలో శ్యామలా గోపాలన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఐస్టా-2026 టోర్నమెంట్ రెండో రోజు పోటీలను ఆయన తిలకించి, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.
80- 85 ఏళ్ల వయస్సు దాటిన క్రీడాకారులు సైతం ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. క్రీడాకారులు ప్రతిభ కనబరిచి పాల్వంచకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వై. వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్నగౌడ్, కందుకూరి




రాము, బూసి శ్రీను, వాసు, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# హమారా ప్రసాద్ అరెస్టుపై దళిత సంఘాల హర్షం



**కొత్తగూడెం, సెప్టెంబర్ 19 (తెలంగాణ వాణి):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను కించపరిచేలా అసభ్యకర వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై హమారా ప్రసాద్ అరెస్టు కావడంపై దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు తాళ్లపల్లి రవి పిలుపు మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. మధుసూదనరావు (చిన్ని) ఆధ్వర్యంలో కొత్తగూడెంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అరెస్టును దళిత సంఘాల పోరాట విజయంగా పేర్కొంటూ ప్రభుత్వానికి, పోలీసు యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వరరావు, మాల మహానాడు నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రవీందర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు నక్కా సృజన, జిల్లా నాయకులు శనగ పుల్లయ్య, గాదె రాజేందర్, పోచంపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారిక కార్యక్రమాలకు అన్ని కార్మిక సంఘాలను ఆహ్వానించాలి

## - సీఐటీయూ డిమాండ్

**కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 19 (తెలంగాణ వాణి):** సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ రెండేళ్ల కాలపరిమితి ముగిసినందున, గుర్తింపు పొందిన అన్ని రిజిస్టర్డ్ కార్మిక సంఘాలకు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం కల్పించాలని సీఐటీయూ అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పీవీకే గని మేనేజర్ రవికిరణ్, వెల్ఫేర్ ఆఫీసర్ షకీల్‌కు వినతిపత్రం అందజేశారు. సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీ తదితర అధికారిక కార్యక్రమాలకు అన్ని సంఘాలను ఆహ్వానించాలని కోరారు. గుర్తింపు ఎన్నికలు జరిగే వరకు



అన్ని కార్మిక సంఘాలతో సమస్యలపై చర్చించాలని, గుర్తింపు సంఘాల పేరుతో యాజమాన్యం రికవరీ చేస్తున్న చందా, సభ్యత్వ రికవరీలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

# భిన్నత్వంలో ఏకత్వమే మన సంస్కృతి



## - ఐక్యతతోనే ప్రగతిపథం సాధ్యం: సాబీర్ పాషా

**కొత్తగూడెం, సెప్టెంబర్ 19 (తెలంగాణ వాణి):** పండుగలు, ఉత్సవాలు మతసామరస్యానికి, సోదరభావానికి ప్రతీకలని సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్.కె. సాబీర్ పాషా అన్నారు. వినాయక చవితి సందర్భంగా 50వ డివిజన్ దుర్గన్ బస్తీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించారు. భిన్నత్వంలో ఏకత్వం, కులమతాలకు అతీతంగా ఐక్యతతో జీవించడమే సమాజ ప్రగతికి మార్గమన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సన్మార్గంలో పయనించాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దాసరి శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు



సికిందర్ సింగ్, పుణ్ణం సింగ్, గోవింద్ సింగ్, రథం కౌర్, నంగి కౌర్, బహద్దూర్ సింగ్, బీమా సింగ్, పవన్ సింగ్, బల్వం సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# గణపతి మండపాలను సందర్శించిన ఐఎన్టీయూసీ నేతలు



**కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 20 (తెలంగాణ వాణి)** రుద్రంపూర్ ఏరియాలోని సిద్ధి వినాయక మండపాలను ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్ శనివారం నాయకులతో కలిసి సందర్శించారు. మార్కెట్ ఏరియా, భారత్ గ్యాస్ లైన్, జీఎం కార్యాలయం పక్కన ఉన్న ఎంసీ క్వార్టర్స్ కాలనీల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని గణనాథుడిని ప్రార్థించారు. కార్యక్రమంలో సకినాల సమ్మయ్య, మోహన్ రెడ్డి, మల్లికార్జున్, శంకర్, ఆగయ్య, కిషోర్, అజయ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ విఘ్నేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ కౌన్సిలర్ మాచర్ల



**కొత్తగూడెం, సెప్టెంబర్ 19 (తెలంగాణ వాణి):** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 30వ డివిజన్‌లో కొలువుదీరిన శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామివారిని సీపీఐ పట్టణ కమిటీ సహాయ కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో 30వ డివిజన్ యూత్ సభ్యులు చింటూ, ఎస్.కె. అబ్బ, చాగంటి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలి

## - జీతాలు చెల్లించడంలో నిర్లక్ష్యంపై సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ధర్నా



**కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 20 (తెలంగాణ వాణి):** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్ ఎం. వెంకటేశ్వర్లుపై చర్యలు తీసుకుని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు, సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు భూక్య రమేష్ డిమాండ్ చేశారు. సివిల్ ఎస్ఈ కార్యాలయం ఎదుట శనివారం కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. సెంట్రల్ వర్క్‌షాప్‌లో రెండేళ్లుగా పనిచేస్తున్న కార్మికులకు బూట్లు, దుస్తులు, గ్లౌజులు, టోపీలు తదితర రక్షణ పరికరాలు అందించలేదని ఆరోపించారు. అలాగే ప్రతి నెల 7వ తేదీలోపు చెల్లించాల్సిన జీతాలను ఆలస్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఈ సరిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి సోమవారం జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో కార్మికులు ధర్నా విరమించారు. కార్యక్రమంలో సూర ఐలయ్య, ఎన్. రమేష్, గుగులోత్ సక్రం, చందర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# లోకకల్యాణమే లక్ష్యంగా పాదయాత్ర సాగాలి

## - పర్యావరణ పరిరక్షణతోనే సమాజానికి మేలు: సాబీర్ పాషా

**కొత్తగూడెం, సెప్టెంబర్ 20 (తెలంగాణ వాణి):** లోకకల్యాణం, మానవాళి శాంతి, ఐక్యతే లక్ష్యంగా చేపట్టిన ‘భద్రాద్రి రాముడు టు గోవిందుడు’ పాదయాత్ర విజయవంతం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా ఆకాంక్షించారు. భద్రాచలం నుంచి తిరుపతి వరకు సుమారు 600 కిలో మీటర్ల పాదయాత్ర బృందానికి భద్రాద్రి జిల్లా సరిహద్దులో మేయర్ మూడ్ గణేష్తో కలిసి సంఘీభావం తెలిపారు. ఆధ్యాత్మికతతో పాటు సామాజిక బాధ్యతగా ప్రతిరోజూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం అభినందనీయమని సాబీర్ పాషా పేర్కొన్నారు. శాంతి, ఐక్యతలతోనే సమాజ ప్రగతి సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, వై. వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ మురళి, సనత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## వాహనాల బ్యాటరీల దొంగ అరెస్టు

### రూ.లక్ష విలువైన 16 బ్యాటరీలు స్వాధీనం






**హసన్‌పర్తి, సెప్టెంబర్ 19 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

రాత్రివేళల్లో ట్రాక్టర్లు, లారీల నుంచి బ్యాటరీలు దొంగిలిస్తున్న నిందితుడిని కాకతీయ యూనివర్సిటీ పోలీసులు అరెస్టు చేశారు. బాలసముద్రానికి చెందిన పస్తం అయిలు కుమార్ (35)ను అదుపులోకి తీసుకుని, అతడి వద్ద నుంచి సుమారు రూ.లక్ష విలువైన 16 బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నారు. జవహర్‌కాలనీ, వడ్డేపల్లి, మిల్స్‌కాలనీ, మడికొండ ప్రాంతాల్లో నమోదైన ఐదు బ్యాటరీ చోరీ కేసుల్లో నిందితుడు నేరాలను అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. గతంలోనూ అతనిపై పలు దొంగతనం కేసులు ఉన్నట్లు వెల్లడించారు. కేసును ఛేదించిన కేయూ ఇన్‌స్పెక్టర్ ఎస్. రవికుమార్, ఎస్ఐ కె. నవీన్‌కుమార్, క్రైమ్ సిబ్బంది అహ్మద్ పాషా, రాజశేఖర్‌లను ఉన్నతాధికారులు అభినందించారు.

## ప్రమాద బాధితులకు బండి సంజయ్ తక్షణ సాయం

### కాన్వాయ్ ఆపి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు





**కరీంనగర్, సెప్టెంబర్ 19 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి పరిధిలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదాన్ని గమనించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ వెంటనే తన కాన్వాయ్‌ను నిలిపి బాధితులకు సహాయం అందించారు. డివైడర్‌ను ఢీకొని కారు బోల్తా పడటంతో ముగ్గురికి గాయాలయ్యాయి. భద్రతా సిబ్బంది సహాయంతో క్షతగాత్రులను వాహనం నుంచి బయటకు తీసి కాన్వాయ్‌లోని పోలీసు వాహనం ద్వారా ఆసుపత్రికి తరలించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రమాద సమయంలో వెంటనే స్పందించి సహాయం అందించిన బండి సంజయ్ చర్యలను పలువురు అభినందించారు.

## రాయికోడ్‌లో పేరెంట్- టీచర్ సమావేశం

### బ్యాగ్‌లెస్ డే, ఫుడ్ ఫెస్టివల్ నిర్వహణ



**రాయికోడ్, సెప్టెంబర్ 19 (తెలంగాణ వాణి):**

రాయికోడ్ మండలంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా శనివారం పేరెంట్--టీచర్ సమావేశం, బ్యాగ్‌లెస్ డే, ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు, క్రమశిక్షణ, ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసంపై తల్లిదండ్రులతో చర్చించారు.
బ్యాగ్‌లెస్ డేలో విద్యార్థులకు సృజనాత్మక, ఆచరణాత్మక కార్యక్రమాలు నిర్వహించగా, ఫుడ్ ఫెస్టివల్‌లో వివిధ ఆహార పదార్థాలను ప్రదర్శించారు. పోషకాహారం, పరిశుభ్రత, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు సూర్యకాంత్, శ్రీను, అశోక్, బాలాజీ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఉపాధ్యాయులు యాదవులు, తులాసి, శోభ, సల్మా, శ్రావణి పాల్గొన్నారు.

## కరువు నివారణ చర్యలు చేపట్టాలి




### - కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏఐకేఎంఎస్ ధర్నా

**కొత్తగూడెం, సెప్టెంబర్ 19 (తెలంగాణ వాణి):**

జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులపై సమగ్ర సర్వే నిర్వహించి పంట నష్టాలపై నివేదిక రూపొందించి కరువు నివారణ చర్యలు చేపట్టాలని ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో రైతులు, కూలీలు శనివారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఏవో రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు.సీతారామ ప్రాజెక్టు కాలువ పనులు పూర్తి చేసి సాగునీరు అందించాలని, పంట నష్టాలకు పరిహారం ఇవ్వాలని, పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని, ఫారెస్ట్ అధికారుల దాడులు నిలిపివేయాలని నాయకులు డిమాండ్ చేశారు. సాగుబోర్లకు రోజుకు 16 గంటల నాణ్యమైన త్రీఫేస్ విద్యుత్, ఉపాధి హామీ పథకంలో రూ.600 కూలీతో 200 రోజుల పని కల్పించాలని కోరారు.రాష్ట్ర నాయకురాలు పెద్దగోని ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగిన ధర్నాలో జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, ఎస్.కె. ఉమర్, కొమరం సత్యనారాయణ, సహాయ కార్యదర్శి భూక్య హర్ష్య, కుంజ కృష్ణ, భూక్య నర్సింగ్, ఇంటిక లక్ష్మి, రమేష్, బాబు, వెంకట్రామ్, ముసలి సతీష్, కుంజ జోగారావు, రామలక్ష్మి, లిక్కి నరేష్, రాజేష్, మడకం రాకేష్, బత్తుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నానో ఫర్టిలైజర్ ఎరువులతో పంటలకు అధిక ఉపయోగాలు



### - మండల వ్యవసాయ అధికారిని వెంకట్రా రావమ్మ

**కొమురవెల్లి సెప్టెంబర్.19( తెలంగాణ వాణి ప్రతినిధి)**

నానో ఫర్టిలైజర్ ఎరువులతో పంటలకు అధిక ఉపయోగాలు ఉన్నాయని తద్వారా దిగుబడులు పెరిగి రైతులకు లాభదాయకంగా ఉంటుందని మండల వ్యవసాయ అధికారిని వెంకట్రా రావమ్మ తెలిపారు. శనివారం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని గౌరయపల్లి నరెడ్ల శ్రీనివాస్ రెడ్డి రైతుకు చెందిన కిష్టంపేట శివారు వరి పంటలో ప్రయోగాత్మకంగా నానో యూరియా ఎరువును డ్రోన్ ద్వారా పిచికారి చేయించారు. అనంతరం సర్పంచ్ బొచ్చు రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు నానో ఫర్టిలైజర్ ఎరువులు అన్ని రకాల పంటలకు తగిన మోతాదులో వాడుకోవచ్చని తెలిపారు. వరి మొక్కజొన్న పత్తి కంది పంటలలో రెండో దఫా వేసే ఎరువులలో రైతులు నానో ఫర్టిలైజర్ ఎరువులు డ్రోన్ ద్వారా పిచికారి చేస్తే సూక్ష్మాతి సూక్ష్మ బిందు రూపంలో పంటలకు చేరి అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పంటలలో యూరియాను అధికంగా వాడడం వల్ల పచ్చదనం పెరిగి చీడపీడలు ఆశించడంతో రైతులు పురుగుమందులను వాడి పెట్టుబడులు పెంచుకుంటున్నారన్నారు. నానో ఫర్టిలైజర్ ఎరువులు సిఫారసు మేరకు పిచికారి చేస్తే పంటలు ఆరోగ్యంగా ఉండడంతోపాటు చీడపీడల ప్రభావం ఉండదన్నారు. నానో ఫర్టిలైజర్ ఎరువులు యూరియా డి ఏ పి పొటాష్ లిక్విడ్ రూపంలో ఉన్నాయని రైతులు వాటిని పంటలలో ఉపయోగించి సాగు ఖర్చును తగ్గించుకోవాలని సూచించారు. రైతులు ఎక్కువగా సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ నీలకొండయ్య, రైతులు బొచ్చు మహేష్, రవీందర్ రెడ్డి, బొచ్చు కిషన్, కొయ్యడ కనకయ్య, అంజయ్య, బాలయ్య, మహేష్,, చిట్యాల అశోక్, కనకయ్య, స్వామి తదితరులు ఉన్నారు.

## ఈఎల్‌వీ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

### - 75కు పైగా కంపెనీలు.. 3 వేల మంది అభ్యర్థులు.. 500 మందికి పైగా ఉద్యోగాలు





**చౌటుప్పల్, సెప్టెంబర్ 19 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి):**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం వివీఆర్ గార్డెన్‌లో శనివారం ఈఎల్‌వీ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఫౌండేషన్ చైర్మన్ డా. ఇరుగుదిండ్ల భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మేళాకు 75కుపైగా ప్రైవేట్ కంపెనీలు హాజరై అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించాయి. జాబ్ మేళాకు సుమారు 3,000 మంది అభ్యర్థులు హాజరుకాగా, 500 మందికి పైగా ఉద్యోగాలకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా డా. ఇరుగుదిండ్ల భాస్కర్ మాట్లాడుతూ యువతలోని ప్రతిభను గుర్తించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఈఎల్‌వీ భాస్కర్ ఫౌండేషన్ బృందం, కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నూకల రంగారావు

**పాల్వంచ, సెప్టెంబర్ 19 (తెలంగాణ వాణి):**



పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నూకల రంగారావు రెండోసారి నియమితులయ్యారు. టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ ఉత్తర్వుల మేరకు ఆయన నియామకం జరిగినట్లు సమాచారం. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల తనకు మొదటి నుంచి నిబద్ధత ఉందని, పదవి ఉన్నా లేకున్నా పార్టీ కార్యకర్తగా కొనసాగుతానన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నకు కృతజ్ఞతలు తెలిపారు.

## గణనాథుని మండపాన్ని దర్శించుకున్న వేముల విపుల్



**నకిరేకల్ : సెప్టెంబర్ 19 (తెలంగాణ వాణి)**

నకిరేకల్ మండలం గొల్లగూడెం గ్రామంలో శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీకృష్ణ యూత్, మల్లికార్జున యూత్, శ్రీరామ యూత్, యువసేన యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక మండపాల వద్ద స్వామి వారిని కాంగ్రెస్ పార్టీ యువ నేత వేముల విపుల్ దర్శించుకున్నాడు.
ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ లక్ష్మి సత్యనారాయణ , కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.